మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడ్‌మెట్, మే 3: గౌతంనగర్ డివిజన్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం డివిజన్‌లో రైల్వే గేట్ నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాలతో డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పోచారం,మే3: పోచారం మున్సిపాలిటీ వరంగల్ ప్రధాన రోడ్డుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోచారం పోలీసులు కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ గ్రామంలో నివాసం ఉంటూ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న మెట్టు అఖిల్ (27)తన బైక్‌పై వరంగల్ రోడ్డుపై గల ఓ రెస్టారెంట్‌కు చేరుకోగానే రాయల్ బైక్ పై ఓ వ్యక్తి రాంగ్‌రూట్‌లో వేగంగా వెళ్ళి ఢీకొట్టాడు. దీంతో ముందు బైక్ పై నుంచి కింద పడిపోయిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.కేసు నమోదు చేసి పోచారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంలో లభించిన డబ్బులు పోలీసులకు అందజేత

నజీర్‌కు డబ్బులు అందజేస్తున్న ఎస్ఐ హారిక, వల్లపు బుచ్చిబాబు

శామీర్‌పేట్,మే3 : శామీర్ పేట్ గ్రామానికి చెందిన బుచ్చిబాబు మానవత దృక్పథాన్ని చాటుకున్నాడు. శామీర్‌పేట్ ఎస్‌బీఐ ఏటీఎంలో లభించిన డబ్బులను శామీర్ పేట్ పోలీసులకు అప్పగించాడు. వివరాల్లోకి వెళితే.... శామీర్ పేట్ గ్రామానికి చెందిన వల్లపు బుచ్చిబాబు గ్రామంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లాడు. అప్పటికే మిషన్‌లో డబ్బులు ఉన్నాయి. వెంటనే ఆ డబ్బులను పోలీసులకు అప్పగించాడు. విచారించిన ఎస్ఐ హారిక శామీర్‌పేట్ గ్రామానికి చెందిన మహ్మద్ నజీర్ అనే వ్యక్తివి అని తెలుసుకున్నారు. వెంటనే బాధిత వ్యక్తిని పిలిపించి రూ. 10వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబును పోలీసులు అభినందించారు.

ఉప్పల్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

ఉప్పల్,మే3: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిల్కానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ పనులపై పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, శానిటేషన్ అధికారులు ఉన్నారు.

పనుల వివరాలు తెలుసుకుంటున్న జడ్సీ

గృహిణి అదృశ్యం

మధుశ్రీలత (ఫైల్)

మల్కాజిగిరి మే 3: గృహిణి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం... రామకృష్ణాపురం ఆఫీసర్స్ కాలనీకి చెందిన మధు సురేష్ కుమార్‌కుభార్య మధు శ్రీలత (47) ఉంది. కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. శుక్రవారం మధ్యాహ్నం సురేష్ కుమారు నిద్రలేచి చూసేసరికి తన భార్య కనిపించలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట,మే3: ఇంటి పన్నులో 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ సూచించారు. ఇంటిపన్ను వసూళ్లలో భాగంగా 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి ఎర్లీ బర్డ్ పథకం గడువును 7వరకు పొడిగించిందన్నారు. ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ గృహ, వాణిజ్య ఆస్తియజమానులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజలు సిబ్బందికి సహకరించి వెంటనే ఆస్తిపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు.

రేపటి నుంచి రైతులకు అవగాహన

మేడ్చల్ కలెక్టరేట్, మే 3: ఈ నెల 5వ తేదీ నుంచి జూన్ 16 వరకు జిల్లాలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శనివాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలానికి అన్నదాతలను సమయాత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ రూపొందించిందని, జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పేరుతో ఈనెల 5వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గ్రామంలో రైతు వేదిక/గ్రామ పంచా యతీ వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రైతు నమోదు కార్యక్రమం 5వ తేదీ నుంచి ప్రారం భమవుతుందని, ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ఆధారిత పథకాల లబ్ధికోసం పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్‌తో వచ్చి మీసేవ ద్వారా, వ్యవసాయ శాఖ అధికారి వద్ద రైతు నమోదు కార్యక్ర మం చేసుకోవాలని సూచించారు.



బీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డికి డాక్టరేట్

డాక్టరేట్ అందుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి

ఘట్‌కేసర్,మే 3: ఘట్ కేసర్ మున్సిపాలిటీ బొక్కొనిగూడకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, శుభమస్తు ఇన్ ఫ్రాగ్రూప్ చైర్మన్ బొక్క విష్ణువర్ధన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలకు గాను గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. తమిళనాడు రాష్ట్రం హోసూర్ పట్టణంలో జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో బొక్క విష్ణువర్ధన్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ పట్టాను అందించి గౌరవించారు. తనకున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి గత కొన్ని సంవత్సరాలుగా అక్షర ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజలకు సామాజిక, ఆర్థిక, వైద్యపరంగా, కరోనా సమయంలో వందల మందికి అందించిన సేవలను గుర్తించటంతోపాటు తెలంగాణలో ఉన్న నిరుద్యోగ యువతకు అన్ని రకాల పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ అదిస్తున్నందుకు గాను ఆ సంస్థ గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టరేట్ రావడం పట్ల ఆనందంగా ఉందని, మరింత సామాజిక సేవ చేసే బాధ్యత పెరిగిందన్నారు. డాక్టరేట్ పట్టా అందించిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ వైరు తెగిపడి డెకరేషన్ సామగ్రి దగ్ధం

ఘట్‌కేసర్‌లో దగ్ధమవుతున్న పంక్షన్ హాల్ సామగ్రి

ఘట్ కేసర్, మే 3: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ వైర్ తెగిపడి ఓ ఫంక్షన్ హాల్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో రూ.6లక్షలకు ఆస్తి నష్టం జరిగిన ఘట్ కేసర్ పట్టణంలో శనివారం జరిగింది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం..ఘట్ కేసర్ పట్టణంలోని ఎదులాబాద్ రోడ్డులో ఉన్న ఎస్ఎం ఫంక్షన్‌హాల్ సమీపంలో ఉన్న విద్యుత్ వైర్ తెగిపడి మంటలు అంటుకున్నాయి. ఫంక్షన్‌హాల్‌లో ఉన్న డెకరేషన్ సామగ్రికి మంటలు అంటుకోవటంతో పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నడంతో ఫైర్ ఇంజన్ సహాయంతో పంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సంఘటనతో రూ.6లక్షలకు

రూ.6 లక్షలకు పైగా ఆస్తి నష్టం

పైగా విలువ గల డెకరేషన్ సామగ్రి దగ్ధమైనట్లు బాధితుడు ఉల్లి ప్రణయ్ యాదవ్ తెలిపారు. గత నెలలోనే వివాహాలు అధికంగా ఉన్నందున రూ.6లక్షలతో సామగ్రి కొనుగోలు చేసినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభానికి ఉన్న వైరు ప్రమాద స్థాయిలో ఉందని విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తనకు నష్టం జరిగిందని, ఈ విషయమై విద్యుత్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ విద్యార్థినికి ఊపిరి పోసిన నిమ్స్ వైద్యులు

ఖైరతాబాద్, మే 3 : ఇంటర్ పరీక్షల్లో ఫెయిలు కావడంతో రసాయన పదార్థం సేవించి అస్వస్థతకు గురైన ఓ విద్యార్థినికి నిమ్స్ వైద్యులు ప్రాణం పోశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన పల్లా శృతి గత నెల 23న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న ఓ రసాయన పదార్థాన్ని సేవించింది. ఆమెకు కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ దవాఖానలో చేర్పించినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో నిమ్స్ దవాఖానకు తరలించారు. సుమారు ఏడు రోజుల పాటు మెరుగైన చికిత్స అందించడంతో ఆమె కోలుకుంది. దీం తో వైద్యులు ఆమెను డిశ్చార్జి చేశారు.

వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, మే 3: ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. మధ్యాహ్నం వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి తాగునీటిని, చలి వేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను యూపీ హెచ్ సీ , పీహెచ్‌సీ కేంద్రాలకు ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో పంపిణీ చేయించాలనారు. మూగ జీవాలు, పక్షులకు తాగునీరుఅందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలనిసూచించారు.

దివ్యాంగ అర్చకుడిపై దాడి హేయమైన చర్య

జవహర్‌నగర్, మే 3: దివ్యాంగ అర్చకుడిపై దుండగులు దాడి చేయడం దుర్మార్గమని, దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దివ్యాం గ అర్చకుడిపై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ.. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దుర్గప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న జితేందర్ శర్మపై గత నెల 15న దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే దివ్యాంగ అర్చకుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మం లో శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ గౌడ్, భిక్షపతి గౌడ్, బి రమేష్, శ్రీనివాస్ బాబు, ధన్‌రాజ్, నరసింహ పాల్గొన్నారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 3: ఈనెల 5 నుంచి కీసర మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 5 నుంచి 13వ తేద వరకు భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామన్నారు. ఈనెల 5న ధర్మారం, నర్సంపల్లి, 6న తిమ్మాయిపల్లి, యాద్గార్పల్లి ఈస్ట్, యాద్గార్పల్లి వెస్ట్, 7న చీర్యాల్, కీసర, 8న హరిదాస్‌పల్లి, కీసర దయార, 9న అహ్మద్ గూడ, నాగారం, బోగారం, 12న కుందన్ పల్లి, రాంపల్లి, 13న గోదుమకుంట రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తామని, రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

పత్రాలతో రండి.. వాహనాలను తీసుకెళ్లండి

ఉప్పల్, మే 3 : రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో 54 గుర్తు తెలియని వాహనాలు ఉన్నాయని ఉప్పల్ ట్రాఫిక్ ఇనెస్పెక్టర్ జి.నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం సదరు వాహన యజమానులు సంబంధిత పత్రాలతో పోలీస్ స్టేషన్ వచ్చి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8712662466, 8712662421,8712662422, 87126 62468 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఘట్ కేసర్ ఇన్‌చార్జి కమిషనర్‌గా భాస్కర్ రెడ్డి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ బి.చంద్రశేఖర్ సెలవులో వెళ్లిన కారణంగా ఆయన స్థానంలో నాగారం కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కలిసి పట్టణంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్‌ను కోరారు. వార్డులో రోడ్లు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.

కోర్టు భవనం పరిశీలన

పీర్జాదిగూడ, మే 2 : పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలో నూతనంగా ఏర్పాటు కానున్న జిల్లా కోర్టు భవనాన్ని శనివారం మల్కాజిగిరి కోర్టు జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి పరిశీలించారు.

ఈ సందర్భంగా భవనంలో కావాల్సిన సదుపాయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తి రఘునాథ్‌రెడ్డి జిల్లా సివిల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జియాదవ్ అధికారులు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి 10 నిమిషాలకో బస్సు

బోడుప్పల్, ఏప్రిల్ 3: చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి నడిచే ప్రత్యేక రైలు ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం ఉదయం 4.20 నుంచి రాత్రి 10గంటల వరకు ప్రతి 10నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత తెలిపారు.ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శనివారం ఆమె మాట్లాడుతు చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు మణుగూరు, చెన్నై ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైల్లు ప్రతి రోజూ ఉదయం చేరుకుంటున్నందున వారి రవాణా సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. చర్లపల్లి నుంచి సికింద్రాబాద్ వయామల్లాపూర్, హబ్సిగూడ మీదుగా వెళ్లే 250సీరూట్ బస్సులు ఉదయం 4.20 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10నిమిషాలకు ఒక్క బస్సు నడుస్తున్నట్లు చెప్పారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఉప్పల్ మీదుగా చార్మినార్ వెళ్లే రూట్ నంబర్ 71ఏ ఉదయం 5.20 నుంచి రాత్రి 8.40 గంటల వరకు ప్రతి 20నిమిషాలకు ఒక్క బస్సు, చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి పటాన్ చెరువుకు ఉదయం 4.25 నుంచి 9.50 గంటల వరకు 30 నిమిషాలకోబస్సు, పటాన్ చెరువు నుంచిచర్లపల్లి రైల్వేస్టేషన్‌కు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3.15 వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు, చర్లపల్లి నుంచి ఈసీఐఎల్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే రూట్ నంబర్ 18హెచ్ ఉదయం నుంచి 4.30 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకోబస్సు, చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఉప్పల్, ఎల్బీనగర్ మీదుగా మెహిదిపట్నం వెళ్లే రూట్ నంబర్ 300 ఉదయం 3.30గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఉప్పల్, రామంతాపూర్, హిమాయత్ నగర్ మీదుగా బోరబండకు వెళ్లే రూట్ నంబర్ 113ఎఫ్ ఉదయం 8.35నుంచి రాత్రి 7.35 గంటల వరకు నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం చర్లపల్లి నుంచి ఉప్పల్ మీదుగా 139బస్ సర్వీసులను నడుపుతుండగా ఇటీవల మరో 123 బస్సులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్ర యాణికులు వినియోగించుకోవాలని కోరారు.

ఆకట్టుకున్న కూచిపూడి

మినీ శిల్పారామంలో చిన్నారుల నృత్య భంగిమలు.

రామంతాపూర్,మే 3: ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అర్చన శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశ పంచరత్న, సరోజ దళ నేత్రి, మాధవ మాధవ, భోశంభో, ఒకపరి కొకపరి, పద్మావతి పరిణయం నృత్య రూపకం అంశాలను సహస్ర, కీర్తన, హంసిని, సింధూర, శ్రీహిత, సుదీక్ష, హర్షిని, తనిష్క, రుహానిక, తాన్విశ్రీ తదితరుల నృత్య ప్రదర్శన ఆహుతలను మెప్పించారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత వెంకటరెడ్డి ,ఊర్వశి అంబటి కూచిపూడి కళాకారిణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నా ల గీతా ప్రవీణ్ ముదిరాజ్.

రామంతాపూర్, మే 3: చిలుకానగర్ డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీలో రూ.64 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు,బస్తీల కు నూతనంగా రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బీఆర్ఎస్ నాయకులు జగన్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి ,శ్యామ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ వద్ద గాలికి కూలిన రేకులు

ఉప్పల్ , మే 3 : తీవ్రమైన గాలిదుమారానికి శనివారం చర్లపల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వేటెర్మినల్ ప్రవేశద్వారం రేకులు కూలిపోయాయి. సమయానికి అక్కడ ప్రజలు లేకపోవడం వలన ప్రమాదం తప్పింది.

లబ్ధిదారుల ఎంపికకు సహకరించండి

బోడుప్పల్, మే3: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో రాజీవ్ యువ వికాసం పథకానికి గతనెలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న వారు జీరాక్స్ ప్రతులను సోమవారం సాయంత్రం 05:00 గంటల వరకు అందజేసి త్వరగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు సహకరించాలని కమిషనర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు **శ్రీమతి ఆశంగారి మంజుల**, భర్త: ఎ.శ్రీనివాస్, వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1–57/1/ఎ, ఎస్.ఎన్.రెడ్డి ఎన్‌క్లేవ్, పేట్‌బషీరాబాద్, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా గారు పేట్‌బషీరాబాద్ నుండి మేడ్చల్ బస్టాప్‌కు ఆర్‌టిసి బస్‌లో ప్రయాణిస్తుండగా 28–04–2025న ఎస్ఆర్ఒ మేడ్చల్ వద్ద రిజిస్టర్ అయిన మేడ్చల్ గ్రామం మరియు మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా వద్ద గల ''NJR & KLR నగర్''గా పేరొందిన లేఅవుట్‌లో భాగంగా ఏర్పడిన, సర్వేనెం. 163/1లో 733 చ.గజాల విస్తీర్ణం, **ప్లాట్ నెం. 937 మరియు 938**కు సంబంధించిన 17–01–2024 తేదీనాటి **ఒరిజినల్ పార్టిషన్ డీడ్ నెం. 603/2024** పోయినది. ఎవరికైనా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికినచో నా క్లయింట్‌కు లేదా నాకు తిరిగి అప్పగించగలరు, తగు బహుమానం ఇవ్వబడును.

సం/– పి.పవన్ కుమార్, అడ్వకేట్
B.A. L.L.M, Merc.Law
G2, గ్రౌండ్ ఫ్లోర్, గణేష్ నిలయం,
మేడ్చల్ సివిల్ కోర్ట్స్ కాంప్లెక్స్ ప్రక్కన,
మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా,
సెల్ నెం. 9948291871.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that my clients Smt. Seema Chowdhary, W/o. Jai Prakesh Chowdhary and Smt. Manisha Choudhary, W/o. Om Prakash Chowdhary, R/o. Rukminipuram, Secunderabad have entered into an Agreement of Sale with Smt. Madireddy Sunanda, W/o. Late Sri Madireddy Purushotham Reddy and others to purchase agriculture land adm. Ac. 00-28.66 guntas (subject to measurement of land), in Survey No. 1/A, situated at Haridaspally Village, Ahmedguda, Keesara Mandal, Medchal-Malkajgiri District and paid part of sale consideration and the said land bounded as North by: Agriculture land in Survey No. 1/B, South by: Gramkantam, East by: Agriculture land in Survey No. 1/A part, West by: Road.

In this regard, if any person/persons/ financial institutions/ bankers etc., having any right, claim or title over the above said property in any aspect, please contact the undersigned with relevant original documents within (07) days from the date of this publication, else my client would go for further transaction i.e., execution of Regd. Sale Deed in their favour or his nominee(s), and thereafter no claims shall be entertained, and same will be treated as null and void. Hence this publication.

T. NAVEEN SINGH, Advocate
5-11-107, Plot No. 169,
Venkateshwar Nagar Colony, Meerpet,
Moula-Ali, Hyderabad-500 040,
9391121540.